10 వ కథ..

# దక్షిణం వైపు వాటా

శృంగార కథా మాలిక


'లోకంలో నీ ప్రథమ శత్రువెవరు?' అని రాణి నెవరైనా అడిగితే 'మా ఆడపడుచు మొగుడు' అని టక్కున సమాధానం ఇస్తుంది. చిత్రమేమిటంటే ఆర్నెల్ల క్రితం అతను అతి మంచివాడుగా, తనను కష్టాలనుండి కాపాడడానికి వచ్చిన రక్షకుడిగా అనిపించడం.

అవును, ఆనాటి పరిస్థితులలాటివి. తను పెళ్లయి కాపురానికి వచ్చేసరికి ముప్పై ఏళ్ల ఆడపడుచుకు ఇంకా పెళ్లి కాలేదు. అత్తగారూ, మామగారూ, తన భర్తా ఎంత ప్రయత్నించినా ఏ సంబంధమూ కుదిరేది కాదు. రోజు ఉదయం తన బెడ్‌రూమ్‌లోంచి బయట కొస్తూంటే ఆడపడుచు గుచ్చి గుచ్చి చూసేది. ఆవిడ కంటె ఏడేళ్లు చిన్నదైనా తనకి ముందే పెళ్లయిపోయిందని ఆవిడకి అసూయ చేతనే అలా చేస్తోందని అనుకొంది తను. ఆవిడ తన పేరు అనసూయ నుంచి అసూయగా మార్చుకుంటే బాగుండేదని ఫ్రెండ్స్‌తో చెప్పి నవ్వుకొనేది తను. ఓ రోజు ఆవిడే నిజం కక్కింది—




"అసలు మా తమ్ముడు నా పెళ్లయ్యేదాకా వాడు పెళ్లి చేసుకోనని కూర్చున్నాడు. వచ్చిన సంబంధాలన్నీ తిరక్కొట్టేసేవాడు. 'ఇరవై ఎనిమిదేళ్లు వచ్చాయి కదా, పోనీ చేసుకో' అని నేనూ అన్నా, 'వద్దులే అక్కా, ముందు నీ పెళ్లి కానీ' అన్నాడు. అలాంటిది, నిన్న ఎవరి పెళ్లిలోనో చూసాట్ట, మీ వాళ్లు జోరుగా సంబంధాలు చూస్తున్నారనీ, పెళ్లికి ఆగరనీ విన్నాట్ట. అంతే, నా మాట మర్చిపోయి పెళ్లి పీట లెక్కేసాడు. అంటున్నానని కాదు కానీ, నువ్వేం గొప్ప అందగత్తెవి కావు. నా కంటె కాస్త రంగుంటావు. మొహం నాజూకుగా వుంటుంది. అంతేగా? నాకూ ఇరవై మూడో ఏట అలాగే వుంది. ముప్పై ఏళ్లు వచ్చాక నువ్వెలా వుంటావో అప్పుడు పోల్చి చూడాలి. అప్పుడు తెలుస్తుంది అసలు రంగు" అంటూ ఈసడించింది.

తనేం చేయగలదు? ఏదో ఒకలా ఈవిడకీ పెళ్లయిపోయి




ఇంట్లోంచి వెళ్లిపోతే మంచిదని ఆశ పెట్టుకుంది. మొగుణ్ణీ పోరింది– సంబంధాలు గట్టిగా చూడమని. కావాలంటే తవ వగ ఒకటి అమ్మైనా కట్నం ఎక్కువిమ్మని సలహా చెప్పింది. పెళ్లి కుదరడం మాటలా? ఆడపడుచుకు రూపం లేదు, చదువు పెద్దగా లేదు, ఓ తీరూ, తెన్నూ ఏమీ లేవు. వయసూ మీద పడిపోతోంది.

అందుకే, రంగా ఆవిడ్ని పెళ్లి చేసుకొంటావని అవగానే అతను దేవుల్లా కనబడ్డాడు. అతను ఊరికి చివర్లో వున్న ఫ్యాక్టరీలో ఫోర్మన్. అయినా యూనియన్ లీడర్ కాబట్టి పని చెయ్యక్కర్లేదు. వాళ్లదే ఆఫీషియల్ యూనియన్. ఎంతసేపూ వర్కర్ల గొడవలు తీరుస్తూ గంటల తరబడి యూనియన్ ఆఫీసులో టీలు తాగుతూ చర్చలు చర్చిస్తూ–ఇలా గడిపేయడంతో పెళ్లి విషయం వెనకబడిందట. చివరికి ముసలి తల్లి ముచ్చట తీర్చడానికి, తను ఏ టైముకి వచ్చినా వోరెత్తకుండా పడుండే పిల్లకోసం చూసి చూసి ఈ అమ్మాయిని ఎంచుకొన్నాడు.

పెళ్లయిన నెల్లాళ్లకే ఆడపడుచు కాపురానికి వెళ్లడం, తామూ ఇల్లు మారడం జరిగింది. తుఫాను దెబ్బకి పెరట్లో మామిడి చెట్టు ఇంటి మీదకు ఒరిగింది. భయంవేసి అప్పటికప్పుడు ఈ వాటా ఖాళీగా వుంటే ఇక్కడికి వచ్చి పడ్డారు. తమూ, భర్తా, అత్తగారూ, మామగారూ. ఆడపడుచు వారం రోజులకోసారి భర్తతో కలిసి వచ్చి ఓ పూట వుండి వెళ్తుండేది. తనమీద ఇదివరకున్న కోపం తగ్గి, కాస్త నవ్వుతూ పలకరిస్తోంది. రంగా కాస్త దూరంగానే మసిలేవాడు. అతని కంటె తనకి చదువెక్కువన్న కాంప్లెక్సేమో!

సంక్రాంతికి ఆడపడుచూ, మొగుడూ వచ్చినప్పుడు ఓ రోజు తను బాత్‌రూమ్‌లో స్నానం చేస్తోంది. కాకి ఎత్తుకెళ్లి పడేసిన వేలి గిన్నె తీసివ్వడానికి రంగా ఇంటి కప్పెక్కాడు– 'పెంకులు జారతాయి నాయనా, పక్కింటి పిల్లల్నెవర్నైనా ఎక్కించి తీయిస్తాలే' అని అత్తగారు అంటున్నా వినకుండా. 'మగాడన్నాక ఆ మాత్రం ధైర్యం వుండకపోతే ఎలా?' అంటూ డబ్బా ఒకటి–ఈయనకి ఇలాంటి పనులంటే భయం. ఆయన మీద విసురన్న మాట!

పైకెళ్లాక జారితే ఏం చేస్తాడో! స్నానం చేస్తూ తలెత్తి చూసింది. ఇదివరకు బాత్‌రూమ్‌కి పూర్తిగా కప్పు వుండేదిట. తుఫాను వచ్చినప్పుడు ఓ రేకు ఎగిరిపోతే ఇంటాయన మళ్లీ వేయించలేదు. దానివల్ల బాత్‌రూమ్‌లో సగం భాగం పై నుంచి చూస్తే కనబడుతుంది.

పైకి చూస్తే రంగా కనబడ్డాడు చేతిలో గిన్నెతో. ఎంత జాగ్రత్తగా సిమెంట్ పట్టీమీద నడుస్తున్నా పెంకులు 'పట పట' మంటున్నాయి. జారిపడతాడేమోననే ఉత్కంఠతో నీళ్లు పోసుకోవడం మానేసి, చెంబు కింద పెట్టేసి అలాగే చూడసాగింది. రంగా నిలదొక్కుకుని అనుకోకుండా బాత్‌రూమ్‌కేసి చూశాడు. తను దిసమొలతో కనబడగానే నిశ్చేష్టుడైపోయి అలాగే చూస్తూ వుండిపోయేడు. కింద అత్తగారు 'ఏమయింది నాయనా, కళ్లు తిరిగాయా? నిచ్చెన వేయనా?' అని అరుస్తోంది. తను ఏ స్థితిలో వుందో తనకి తట్టడానికి రెండు నిమిషాలు పట్టింది. చటుక్కున కప్పున్న వైపు లోపలికి పరుగెట్టింది.

అప్పటికే జరగవలసిన ప్రమాదం జరిగిపోయినట్టుంది. రంగాకు తన అందం మతి పోగొట్టినట్టుంది. తన భర్త చెప్పిన ప్రకారం చూస్తే అతను పెళ్లికి ముందు అప్పుడప్పుడు ఫ్యాక్టరీలో లేబరాడవాళ్లను రప్పించుకునేవాట్ట, ఫ్రీగానే. వాళ్లు భయం చేతనో, ఏదైనా సాయం చేస్తాడనే భ్రమచేతనో వచ్చేవారు కాబోలు. అయినా ఎండలో పని చేస్తారు, నలుగురైదుగురు పిల్లల్ని కంటారు, సరైన పోషణ వుండదు. వాళ్లకి తన రంగు, సౌష్టవమూ ఎలా వస్తాయి?

పెళ్లయ్యేకైనా చూద్దామంటే ఆడపడుచు పగలు చూస్తే రాత్రి కల్లోకి వచ్చేటట్టుంది. మరి రాత్రిళ్లు కూడా ఆవిడతో గడిపేవాడికి తనలాటి ఒళ్లు చూస్తే ఉచ్చం. నీగం ఆరదిపోకుండా వుండడం సాధ్యం కాదు, అర్థం చసుకోవచ్చు.

చదువూ, సంస్కారం వున్నవాళ్లే, ఘరానా మనుషుల్లో మసిలేవాళ్లే, ఇలాంటి విషయాల్లో కోతుల్లా ప్రవర్తించడం తాను చూసింది. నిత్యం చదువు రాని మొరటు మనుషులతో వ్యవహరించే ఈయన లాంటివాడు వెర్రి వేషాలేస్తే ఆశ్చర్యపడడం ఎందుకు?

ఆవేళ భోజనాల దగ్గర అత్తగారు ఇంకో బూరె వేసుకోమని బలవంత పెడుతూంటే, "రాణి వడ్డిస్తేనే వేసుకొంటాను" అంటూ పట్టుబట్టాడు– "దానికేముంది? అమ్మాయి, నువ్వే వడ్డించాలిట

అతనికి. నీ చేత్తో వేస్తే రుచి ఏమైనా పెరుగుతుందో ఏమిటో!" అని వేళాకోళాలాడుతూ అత్తగారు తనకు వడ్డన అప్పచెప్పింది.

అతను చూపుల్తో గుచ్చేస్తూంటే ఒంగి ఒడ్డించడం ప్రాణ సంకటంగా వుంది. "భలే సరదా మనిషి, మా అల్లుడు" అంటూ అత్తగారు మురిపెం ఒకటి. చివరికి "మామూలుగా చూస్తే తెలీదుకానీ రాణి మహా అందగత్తె" అని రంగా ఓపెన్‌గా అంటున్నా దానిక్కూడా ఎవరు తప్పుబట్టకుండా నవ్వుకున్నారు!

మర్నాడు తెల్లవారు ఝామున తనూ, అనసూయా సంక్రాంతి ముగ్గులేస్తూంటే బాటరీ లైటు పట్టుకు తయారయ్యేడు రంగా. అతని చూపులు ఎక్కడ తడుముతున్నాయోనన్న బెరుకుతో పైట బాగా దోపి జాగ్రత్తగా పెట్టుకుంది. గొంతుక కూచోడంతో అతనికి ఏ 'ఏంగిల్'లో ఏ వంపులు కనబడతాయోనని పైడుగా కూచుని ముగ్గులేస్తోంది. అతను 'అనసూయా, రాణి వేసినట్లుగా వేయి. ఆ 'కర్వ్' చూడు ఎంత బాగుందో' అంటూ బాటరీ లైటు వేసి అటూ, ఇటూ తిప్పతూ వుంటే ' బండాడికి కలాపోసన కూడా వుందే!' అనుకొంది. కానీ పైట మధ్యకొచ్చే సిందన్న విషయం గ్రహించుకోలేక పోయింది. లైటు అక్కడే తచ్చాడడంతో తెలివివచ్చి తనను తాను తిట్టుకొని బాత్‌రూమ్ కెళ్లాలంటూ ఏదో గొణిగి లోపలకి వచ్చిపడింది.

మొగుడితో చెప్పకొందామంటే ఆయన్తో ఏకాంతం కుదరలేదు. కొత్త జంట కదాని తమ రూమ్ అడపడుచుకిచ్చారు. ఇంకో గదిలో అత్తమామలూ, తామూ పడుకొంటున్నారు. అంత చిన్న ఇంట్లో ఏ మూలకి తీసుకెళ్లి చెబుతుంది?

పండుగ మూడు రోజులూ రంగా చెలరేగిపోయేడు. తెలుగు సినిమాలకు మాటలు రాయగలిగిన ప్రతిభ కనబరిచేడు. అతడు అంటున్నది ఒకే అర్థం–బూతు అర్థం. 'అబ్బే, అంత ఇదిగా చెల్లెలి వరుస దాంతో అంటాడా!' అని మనంతట మనం మంచి అర్థం వెతుక్కోవాలి. మిగతా వాళ్లకి ఇవన్నీ తెలియవా? ఇంటల్లుడు కదాని ఊరుకుంటున్నారా? తనదేమైనా పొరబాటుందా? ఆవేళ బాత్‌రూమ్‌లోంచి పైకి చూడడం తప్పా? అతను తనకేసి చూడగానే కెవ్వున అరిచి గోల చేయాల్సిందా? బయటకు వచ్చాక ఆ విషయం ప్రస్తావించి అతన్ని మందలించాల్సిందా? ఎలా చేయగలుగుతుంది? తనంతట తానే రట్టు చేసుకొన్నట్టవదూ?

అతని జోకులకు తను ముఖం మాడ్చుకొంటుంటే, అత్తగారు చివాట్లేసింది కూడా– 'అతనంత కలుపుగోలుగా వుంటే, నీ టెక్కేమిటి? తుమ్మల్లో పొద్దు కుంకినట్లు ఆ ముఖం ఏమిటి?' అంటూ.

ముక్కనుమనాడు కూడా వాళ్ల ఫ్యాక్టరీకి సెలవుట. రంగా, అనసూయ వుండిపోయేరు. ఈయన ఆఫీసుకెళ్లారు. అత్తగారు "పండగ చాలా సరదాగా గడిచిపోయిందోయ్. మీరెక్కడో ఊరికి దూరంగా వుండడం ఎందుకు? పక్కింటి వాళ్లు ఫస్టుకి ఖాళీ చేస్తారట. మీ రొచ్చేయ్యకూడదూ? పక్క పక్కనే ఉంటే, రేప్పొద్దున్న పురిటికీ దానికీ సౌకర్యంగా వుంటుంది" అని.

తను నిత్యం చూడడానికి వచ్చిన ఈ అవకాశం రంగా వదులు కొంటాడా? 'తప్పకుండా. ఇల్లు మారిపోతాం. నాకు ఫ్యాక్టరీ దూరమయినా ఫర్వాలేదు' అనేసేడు.

తను మొగుడి దగ్గర గోలపెట్టింది మర్నాడు. అతను ఓపిగ్గా విన్నాడు. 'నువ్వు పొరబాటు పడుతున్నావేమో'నని ముందు అన్నాడుకానీ, అతని ఎదురుగా జరిగినవన్నీ చెప్పకొచ్చాక ఒప్పకొన్నాడు. కానీ–

"అనసూయకీ, మా అమ్మకీ మహా ఎటాచ్‌మెంట్, పెళ్లి ఆలస్యమవడంతో చాలా కాలం ఇంట్లో వుండిపోవడం వలన

తలుపు కన్నానికి చింతపండు పెట్టినా ఆ గదిలో బట్టలు కట్టుకోడానికి కూడా జంకు పట్టుకుంది. ఏ క్షణంలోనైనా చీపురు పుల్లతో అది తీసేసి తన ఒళ్ళు చూస్తాడేమోనని బాత్‌రూంలోనే బట్టలు కట్టుకోవడం ముగించుకుని వచ్చేది.

కాబోలు మరీ దగ్గరయ్యేరు వాళ్లు. అందువల్ల అమ్మ ఎలాగైనా సాధించి వాళ్లని పక్కింటికి తెస్తుంది. మనం అడ్డు చెప్పి ప్రయోజనం లేదు. రంగా విషయమంటావా? మన జాగ్రత్తలో మనం వుంటే సరి" అన్నాడు.

మొగుడి ద్వారా లాభం లేదని తెల్సుకొన్నాక తన ఫ్రెండ్ దగ్గరికి వెళ్లి పక్కింటివాటా ఖాళీ అవబోతోందనీ, వచ్చి చేరండనీ ఒప్పించబోయింది. కానీ మీ ఇంటాయన్ని అస్సలు నమ్మలేం. ఏడాదిలోపులే ఏదో ఒకటి చెప్పి ఖాళీ చేసేయమంటాడు' అని ఆ ఫ్రెండ్ దణ్ణం పెట్టేసింది.

ఒకటో తారీక్కు ఇంటిలో చేరగానే రంగా చేసిన పని– రెండు వాటాల మధ్య వున్న తలుపుకి కన్నం వుందన్న విషయం కనిపెట్టడం. "పగలు తీసి వుంచుదాం, హాయిగా వస్తూ, పోతూ వుండచ్చు" అని అత్తగారంటే, "లేదు నాకు యూనియన్‌కి సంబంధించిన రాతకోతలుంటాయి. ఇక్కడ బల్ల, కుర్చీ వేసు కొంటాను" అని చెప్పి కుర్చీలో కూర్చునే తలుపు కన్నంలోంచి తమ బెడ్‌రూమ్‌లోకి తొంగి చూసే ఏర్పాటు చేసుకొన్నాడు.

తను అది గ్రహించి తలుపుకో మేకు కొట్టి కేలండర్ తగిలించింది– కన్నానికి అడ్డుగా. కానీ రంగా ఊరుకుంటేగా? దర్జాగా తమ వాటాలోకి వచ్చేసి, 'కేలండర్ గోడకి పెడతారోయ్, తలుపుకి కాదు' అంటూ అది అక్కణ్నుంచి తీసేసాడు. ఈయన ఏమీ మాట్లాడలేదు. ఇంటల్లుడని గౌరవంట! పెళ్లాం అంటే మాత్రం గౌరవం ఇవ్వక్కర్లేదా?

తలుపు కన్నానికి చింతపండు పెట్టినా ఆ గదిలో బట్టలు కట్టుకోడానికి కూడా జంకు పట్టుకుంది. ఏ క్షణంలోనైనా చీపురు పుల్లతో అది తీసేసి తన ఒళ్లు చూస్తాడేమోనని బాత్‌రూమ్‌లోనే బట్టలు కట్టుకోవడం ముగించుకొని వచ్చేది. 'కాకి గిన్నె పడేసిందని ఓసారి' 'ఏంటీనా సరిచేస్తాం'టూ మరోసారీ రంగా ఇంటి కప్పెక్కేడు. ఓసారి చేసిన దానికి బుద్ధొచ్చింది కాబట్టి, బాత్‌రూమ్‌లో కన్నున్న భాగానికి ముడుచుకుపోయి స్నానం చేసేది తను. కానీ ఇలా ఎంతకాలం?

అత్తగారికీ, మామగారికీ కూడా వారం రోజుల్లోనే అర్థం అయిపోయింది, రంగా చేష్టల పరమార్థం. అయినా లేకలేక దొరికిన అల్లుడు. కోపం తెప్పిస్తే కూతుర్ని వదిలేస్తానంటాడన్న భయమో, ఏమో ఎవరు నోరెత్తేవారు కారు. అనసూయ దగ్గిర అన్యాపదేశంగా అనబోతే "షోకులు తగ్గిస్తే సరి, ఎవరూ వెంట బడరు" అంది చుర చుర లాడుతూ. ఎటు తిరిగీ, తనదే తప్పన్నమాట! ఖర్మ! ఆడదానికి మొగుడింట్లో కూడా రక్షణ లేదన్నమాట! అర్థరాత్రి వీధుల్లో తిరగగలిగే రక్షణ ఎప్పటికి వస్తుందో?

శివరాత్రి నాడు జాగరణ చేయడానికి కాంపొండ్‌లో వాళ్లంతా విసిఆర్ తెచ్చి మూడు సినిమాలు వేస్తానన్నారు. రాత్రి అన్ని వాటాల వాళ్లూ పెరట్లో కూచున్నారు. రంగా తన పక్కనే తయారయ్యేడు. తెరమీద ద్రౌపదిని సైంధవుడు బలాత్కరించే దృశ్యం వస్తున్నప్పుడు తన తొడమీద రంగా చెయ్యి పడింది. గ్రహించుకొంది. 'ఇక్కడో పాకుతున్నట్టుంది, కాస్త లైటు వేయండి' అని అరిచింది తను.

లైటువేసి, చూసి, 'ఏమీ లేదు, కంగారుపడకు' అని ధైర్యం చెప్పి, పోనీ మీ దగ్గర లైటు వేసి వుంచుతాం' అన్నారు ఆర్గనైజర్లు. 'లైటు వేస్తే పురుగులొస్తాయి. తీసెయ్యండి' అని రంగా పట్టుబట్టాడు. 'అలా అయితే కాంపౌండంతా లైట్లు వేయండి' అన్నారు కొందరు. అన్ని లైట్ల మధ్య వేషాలేం